జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం | 13 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 10



## మూసి పరివాహక ప్రాంతానికి 1000కోట్లు బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రి
2





# సొమ్ము ప్రజలది.. ఆదాయం ప్రైవేటు వ్యక్తులది..

**వ్యాపారంగా మారిన చిన్న మేడారం జాతర..**

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న దేవదాయ శాఖ అధికారులు**

రాజాపేట, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): రాజాపేట మండలంలోని కుర్రారం చిన్న మేడారంలో ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క సారలమ్మ జాతరలో సామాన్య భక్తులకు నిర్వాహకులు కుచ్చుటోపి పెడుతున్నారు. 30 ఏళ్ల నుంచి రెండేళ్లకు ఒకసారి జాతర నిర్వహిస్తుండడంతో లక్షల మంది దర్శనానికి వస్తారు. ప్రజల సొమ్ము ప్రైవేటు వ్యక్తులకు ఆదాయంగా మారింది. గుట్టు చప్పుడు కాకుండా టెండర్లు పిలిచి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుని,తల్లుల దర్శనానికి వచ్చే భక్తుల జేబులు గుల్ల చేస్తున్నారు. గతంలో టెండర్ల నిర్వాహకులతో భక్తుల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**టెండర్లు ఇలా..!**

జాతర కు టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు దర్శనానికి వచ్చే భక్తులకు రూ 20నుంచి 50 రూపాయలు నిర్ణయించారు. కొబ్బరి చిప్పల నిర్వహణకు రూ.65వేలు, లడ్డు ..మిగతా 2లో

# ప్రభుత్వ భూముల్లో వెంచర్లా?

**చర్యలు తీసుకోవాలంటూ రెవెన్యూ అధికారులకు పిర్యాదు...**

**పట్టించుకోని పంచాయతీ శాఖ...**



చింతపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) నసర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ వెంచర్ చేశారంటూ అదే గ్రామానికి చెందిన కోడిదాల శ్రీను రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేశారు.ఇప్పటికే భూములకు రెక్కలు రావడంతో కొందరు రియల్టర్లు ప్రభుత్వ భూములను కూడా వదలడం లేదు.దీంతో మండలంలోని రెవెన్యూ అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నసర్లపల్లి గ్రామంలోని 276,286 సర్వే నంబర్ కి అనుసరించి ఉన్న సర్వే నంబర్ 287 లో ప్రభుత్వ భూమి ఉన్నట్లు ఆ భూమిలో కొందరు రియల్టర్లు వెంచర్ నిర్మాణం చేస్తున్నట్లు అట్టి ప్రభుత్వ భూమిని సర్వే చేయించి కాపాడాలని కోరారు. 287 సర్వే నెంబర్ ని సర్వే చేయించి ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులను కోరారు.చర్యలు తీసుకొని యెడల జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

పూర్తి సమాచారం మరో కథనంలో...

## పోలీస్ గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి


2


2

## అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షానే మా పోరాటం

కెసిఆర్ సభను చూసి భయపడుతున్న కాంగ్రెస్ నాయకులు

సభను విజయవంతం చేసేందుకు రైతులు ఎదురుచూపులు

రెండు నెలలుగా ప్రజలను ఇబ్బంది చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎంపీ బడుగు లింగయ్య యాదవ్

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

2



## మూసి పరివాహక ప్రాంతానికి 1000కోట్లు బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రి



భువనగిరి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి న్యూస్): అసెంబ్లీలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మూసీ ప్రక్షాలణ,సుందరీకరణ కోసం బడ్జెట్ నందు 1000 కోట్లు కోరగా వెంటనే స్పందించి కేటాయించినందుకు దన్యవాద ములు తెల్పిన,భువనగిరి ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి మూసి ప్రక్షాలణ వలన,రైతులకు శుద్ధమైన సాగు నీరు లభిస్తుందని మరియు ఇట్టి బడ్జెట్ కేటాయింపు వలన భువనగిరి,ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు,ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మందుల శామ్యూల్,వేముల వీరేశం రామ్మోహన్ రెడ్డి ,పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

నల్లగొండ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. ఒకసారి వచ్చిన దరఖాస్తు మళ్లీ రాకుండా చూసుకోవాలని, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం ప్రజావాణిలో 50 మంది దరఖాస్తు దారులు వారి దరఖాస్తులను సమర్పించారు.

## సొమ్ము ప్రజలది..

## ఆదాయం ప్రైవేటు వ్యక్తులది..

మొదటి పేజీ తరువాయి...

పులిహొర అమ్మకం కోసం రూ. 62000 వేలు, మటన్ మరియు చికెన్ షాప్ నిర్వాహకులకు రూ. 90000 వేలు, పేలాలు అమ్ముకోవడానికి రూ 32000 వేలు ఇక మద్యం, బెల్లం టెండర్లు లోలోపలే జరిగాయి.

**ఏరులై పారనున్న మద్యం... అంతా సిండికేట్**

జాతర అంటేనే మద్యానికి పెద్దపీట. ఎంఆర్పి రేటుపైఎంతైనా అమ్ముకోవచ్చని నిర్వాహకులు గుత్తేదారులకు తెలిపారు.ఇలా అనేక అక్రమాల ద్వారా నిర్వాహకులు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు.ఈ టెండర్ల మాయాజాలంపై అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నిర్వాహకులు అధికారులు కుమ్మక్కైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో జరిగే చల్లూరు,లక్ష్మక్కపల్లి జాతరలో నిర్వాహకులు ఉచితంగా అన్ని ఏర్పాట్లు చేస్తుండగా, ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో నిర్వహించే చిన్న మేడారం జాతరలో నిర్వాహకులు భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారు.ఇకనైనా జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సామాన్య భక్తులు ఉచిత దర్శనం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

**గ్రామపంచాయతీలకు లేని ఆదాయం..**

బూరుగుపల్లి, కుర్రారం గ్రామాల మధ్యన చిన్న మేడారం జాతర 30 ఏళ్ల నుంచి కొనసాగుతున్నది. 2 గ్రామ పంచాయతీల బ్లీచింగ్ పౌడర్, లైట్లు, సిబ్బందిని ప్రజలను జాతర సమయంలో సేవల కోసం వినియోగించుకుంటున్నారు. హుండీ ఆదాయం, టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం మాత్రం రెండు గ్రామ పంచాయతీలకు చిల్లి గవ్వ ఇవ్వకుండా నిర్వాహకులు పంచుకుంటున్నారు.

# అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షానే మా పోరాటం

**అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షనే మా పోరాటం:**
**-కెసిఆర్ సభను చూసి భయపడుతున్న కాంగ్రెస్ నాయకులు**
**-సభను విజయవంతం చేసేందుకు రైతులు ఎదురుచూపులు**
**-రెండు నెలలుగా ప్రజలను ఇబ్బంది చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఎంపీ బడుగు లింగయ్య యాదవ్**



హుజూర్ నగర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఎంపీ బడుగుల లింగ యాదవ్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు లేక ఓవైపు సాగర్ ఆయకట్టు ఎండుతుంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో చలనం రావడం లేదని అన్నారు.ఖమ్మం పాలేరు నీటిని తరలించిన విధంగానే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న అన్ని చెరువులని నింపే విధంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్యలు చేపట్టాలని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డెడ్ స్టోరేజ్ లో ఉన్నా సాగర్ ఆయకట్టు రైతులకు నీటి విడుదల చేసి రైతుల పొలాలు ఎండకుండా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని అన్నారు.నాగార్జునసాగర్ ప్రజలకు నీళ్లు ఎందుకు ఇవ్వలేదని మేము అడిగితే కాలేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ లాంటి ఓ ప్రాజెక్టును పట్టుకొని అవినీతి జరిగిందంటూ ప్రగాల్బాలు పలుకుతున్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత కూడా వాళ్లకే ఉందన్నారు.బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ సభ పెడుతుంటే ఆ సభను చూసి భయపడుతూ మేడిగడ్డ సందర్శన అంటూ చిత్రమైన కార్యక్రమాలను చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పొలాలు ఎండుతున్న,, ఊర్లలో మూగజీవాలకి నీరు అందక ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవేవీ కనిపించడం లేదన్నారు. చలో నల్గొండ సభని విజయవంతం చేసేందుకు రైతులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ గతంలో నీటి కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుండే ఉద్యమం ప్రారంభించామని నేడు కూడా అదే స్థాయిలో మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో మరో నీటి ఉద్యమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, అమర్ గౌడ్ పచ్చిపాల ఉపేందర్, వెంకట్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవేన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి**



నల్లగొండ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భ రోసా , న మ్మ కం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## సిబ్బంది సమస్యల పరిష్కార సంక్షేమం కొరకు అన్నివేళలా కృషి

**జిల్లా యస్. పి చందనా దీప్తి**



నల్లగొండ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్ సిబ్బందికి ఏర్పాటు చేసిన దర్బారులో సిబ్బంది సమస్యల పరిష్కార సంక్షేమ సౌకర్యాల కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని జిల్లా యస్. పి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల బందోబస్తులు, ఎస్కార్ట్, లలో తదితర విధి నిర్వహణలో సిబ్బందికి ఎదురయ్యే సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కార దిశగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది క్రమ శిక్షణతో ఇష్ట పూర్వకంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. వివిధ బందోబస్తులు నిర్వహించే సమయల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణ తో పాటు ఆరోగ్యంగా ఉండుట కూడా ముఖ్యమని అందరూ ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలని అన్నారు. అందుకోసం ప్రతి రోజూ వ్యాయామాలు రోజు వారి దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో బిజీ కారణంగా సరియైన సమయంలో ఆహారం తీసుకోక అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఎల్లప్పుడూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని సూచించారు. సిబ్బంది వారి యొక్క కుటుంబ సంక్షేమం కొరకు అన్ని వేళల అన్ని సౌకర్యాలకు కృషి చేస్తాన్నామని వాటిని సద్వినియోగం చేసుకొని క్రమ శిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ కె.హనుమంత రావు, ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాసు, ఆర్.ఐలు హరిబాబు, సంతోష్, సురప్పా నాయుడు, ఆర్. యస్. ఐలు, కళ్యాణ్ రాజ్, రాజీవ్ నాగరాజు, మమత మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రకు తెలంగాణ ప్రాజెక్టులు కట్టబెట్టిన కేసీఆర్‌కు మాట్లాడే అర్హత లేదు

**కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్**



ఆలేరు, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రాజెక్టులను ఆంధ్ర పాలకులకు తాకట్టు పెట్టిన కేసీఆర్ కు కృష్ణా జలాల పై మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్ అన్నారు. రాజకీయ లబ్ధితో కృష్ణ జలాల సాధన పేరుతో మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో తలపెట్టిన సభ ఏర్పాటు పై ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పిన కేసీఆర్ వైఖరిలో మార్పు రాలేదని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక తెలంగాణ ప్రజలను మరోసారి సెంటిమెంటుతో మోసం చేద్దామని చూస్తున్న కేసీఆర్ రానున్న ఎంపీ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు సభను ఏర్పాటు చేశాడని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ఏకపక్షంగా కృష్ణ జలాలను దొడ్డిదారిన ఆంధ్రకు కట్టబెట్టిన కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని నల్లగొండలో సభ పెడుతున్నాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేసి మరో రెండు గ్యారెంటీలు త్వరలో అమలు కాబోతున్నాయని, సెంటిమెంటుతో ప్రజల ఓట్లు, సీట్లు దండుకుందామనుకున్నా కేసీఆర్ కు మరోసారి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ప్రజలు మర్చిపోలేదని, యాదాద్రి పునర్నిర్మాణంలో జరిగిన అవినీతిని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయట పెడుతున్నాడని, యాదాద్రి మెడికల్ కళాశాల పేరున బి ఆర్ ఎస్ నాయకులు పత్రికలలో తమ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని, తగ్గట్టుగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెంపపెట్టు సమాధానం ఇచ్చాడని గుర్తు చేశారు. ఇకనైనా స్వార్థ రాజకీయాలు మానుకొని తెలంగాణ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాజీ ముఖ్యమంత్రిగా సలహాలు ఇవ్వాలని, కుట్రలు మానుకోవాలని హితవు పలికారు.

## తుర్కపల్లి నూతన ఎస్ఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): తుర్కపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ తక్యుద్దీన్ ను తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్, పాముల రాజు గౌడ్,అరిగే మహిపాల్, బొల్లారం జగదీష్, కురేళ్ళ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకుల ఎల్లయ్యకు పలువురి నివాళులు

**ఎల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



ఆలేరు, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం కొలనుపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల ఎల్లయ్య ఆకస్మిక మరణం పట్ల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం సిద్దులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో చనిపోవడం బాధాకరమని అన్నారు. పార్టీలో చురుకైన ఎల్లయ్య మరణం జీర్ణించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ ఒక చురుకైన వ్యక్తిని కోల్పోయిందని అన్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీర బోయిన రాజయ్య ఆకుల సోమేశ్వరరావు మల్గా సత్తయ్య, రాజబోయిన కొండల్, ఆకుల రాజు, దొంగల సోములు, సొంటెం సోములు, సొంటేం రాజు, సొంటెం రాములు, చిల్క చంద్రయ్య తదితరులు ఉన్నారు.



## జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కిట్స్ విద్యార్థినిల ప్రతిభ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 12 ,ప్రజా జ్యోతి: కరాటే లో రాణించి కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తేవాలని కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు సోమవారం కళాశాల నుండి వరంగల్ జిల్లా నర్సంపేట లోని జరిగిన జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు



కైవసం చేసుకున్న విద్యార్థులను అభినందించే మాట్లాడారు. కళాశాలలో విద్యతోపాటు కరాటే క్రీడలు సాంస్కృతిక కళారంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు కాగా కరాటే పోటీల్లో ప్రథమ బహుమతి, శైలజ ,అఖిల, ధృతి, ద్వితీయ బహుమతి ప్రణీత పావని లు సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ సిహెచ్. నాగార్జున రావు, ప్రిన్సిపాల్ గాంధీ ,ఇన్స్ట్రక్టర్ మాధవి లత, హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా నియమించండి

**ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన సీనియర్ మేట్లు**

చింతలపాలెం ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :- సీనియర్ మేట్లను వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని కోరుతూ సోమవారం ఎంపిడివో జగదీష్ కుమార్ కు సీనియర్ మేట్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలపాలెం మండలంలో 16 గ్రామపంచాయతీలలో కేవలం నాలుగు గ్రామపంచాయతీలలో మాత్రమే ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నారని, మిగతా పన్నెండు గ్రామపంచాయతీలలో గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి వేతనం లేకుండా సీనియర్ మేట్లు



పనిచేస్తున్నారని. ఈ పన్నెండు గ్రామపంచాయతీలలో ప్రస్తుతం పని చేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రభుత్వం నుండి ఆర్డర్ వస్తే నియమించవలసిందిగా ఎంపీడీవో, ఏపిఓ తోపాటు కార్యదర్శులు అందరికీ వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండలం లోని పన్నెండు గ్రామపంచాయతీల సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

## నడిగూడెం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అజయ్ కుమార్

నడిగూడెం ,ఫిబ్రవరి 12 ,ప్రజా జ్యోతి: నడిగూడెం మండల నూతన ఎస్ఐగా జి అజయ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నడిగూడెంలో పనిచేస్తున్న ఎస్సై ఎం ఏడుకొండలు ఇటీవల బదిలీపై తుంగతుర్తి వెళ్లగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ నల్లగొండలో పనిచేస్తున్న జి అజయ్ కుమార్ నడిగూడెం నూతన ఎస్ఐ గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కు ఏఎస్ఐ జగన్నాథం, హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, పోలీస్ సిబ్బంది ప్రసాద్, నరేష్,రామారావు లు అభినందనలు తెలిపారు....




## బదిలీపై వేలుతున్న రాజాపేట ఎంపీడీవోకు ఘన సన్మానం

రాజాపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) : రాజపేట ఎంపీడీవో గా చక్కటి విధులు నిర్వర్తించిన జ్ఞాన ప్రకాశరావు ను సోమవారం పలువురు సత్కరించారు. ఎంపీపీ గోపగాని బాలమణి, ఎంపీవో దినకర్, రాజపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కరాటేలో ప్రతిభ చూపిన కార్నర్ స్టోన్ విద్యార్థులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి):ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి షాటోకాన్ కరాటే టోర్నమెంట్ లో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపారని మిర్యాలగూడ పట్టణంలోని కార్నర్ స్టోన్ పాఠశాల ప్రిన్సిపాల్ బాబా తెలిపారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ"కట" విభాగం లో కె. జస్వంత్ సాయి, కె తన్వి, షేక్ సాధియా, తంజామ్ లు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించగా, వి. అచ్యుత్ సాయి ద్వితీయ స్థానంలో వెండి పతకం కై వసం చేసుకున్నారని, "కుమ్మితే " విభాగంలో జి. శ్రావ్య ప్రథమ స్థానంలో బంగారు పతకం సాధించి నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సీనియర్ కరాటే మాస్టర్ కళ్యాణ్ సారథ్యంలో శిక్షణ పొందిన తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.



# ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన పెద్ద భాగ్యం

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**



నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలంలో వివిధ గ్రామాలలో సర్పంచిగా పని చేసినటువంటి సర్పంచులకు పదవీకాలం ముగిసిన దృష్ట్యా వారి సేవలకు గౌరవంగా ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు వారికి ఘన సన్మానం చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఐదు సంవత్సరాలపాటు సేవలందించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించిన సర్పంచులకు కృతజ్ఞతలు చేశారు జిల్లాలో మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి నాకు సహకరించిన ప్రతి ఒక్క సర్పంచ్ గారికి కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియ జేస్తూ వారికి పూలమాల మరియు జ్ఞాపకతో సత్కరించారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకటరెడ్డి, టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు పాలడుగు ప్రసాద్, స్థానిక



ఎంపిటిసి గుండు శ్రీనివాస్ గార్లపాటి మాలతి శ్రీనివాసరెడ్డి, పిఎస్ఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అనుకోకుండా, దేవ బత్తిని రమేష్ ప్రసాద్, మండలం ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# కోలాటం మాస్టర్ దైద నాగరాజుకు ఘన సన్మానం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి ): పెద్దదేవులపల్లి గ్రామంలో సోమవారం గజ్జె పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం లో నైపుణ్యత కలిగిన దైద నాగరాజు మాస్టర్ ను కోలాటం మహిళా భజన బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాగరాజు గత పది సంవత్సరాల నుండి కోలాటంలో మంచి నైపుణ్యత సాధించారని, ఇప్పటివరకు దాదాపు 50 మహిళ బృందాలకు కోలాటం నేర్పించడం జరిగిందన్నారు. మహిళా బృందానికి ప్రాధాన్యత వహిస్తున్నటువంటి శ్రీదేవి మాట్లాడుతూ కోలాటంలో నైపుణ్యతకలిగిన మాస్టర్ నాగరాజు దగ్గర కోలాటం నేర్చుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈరిగి. దీప్తి, ఇరిగి. నాగమణి ,నాగమ్మ, శ్రావణి, వెంకటయ్య మహిళా బృందం తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

**బీజేవైఎం మండల అధ్యక్షులు సతీష్ నాంపల్లి**



నాంపల్లి, ఫిబ్రవరి, 12(ప్రజాజ్యోతి): ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసే 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో విద్యా రంగంలోకి కేవలం 7.75% (21.389 కోట్లు) నిధులే కేటాయించడం విద్యారంగం పైన చిన్న చూపని యువమోర్చ మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా బడ్జెట్ కేటాయింపులో అతి తక్కువ బడ్జెట్ కేటాయించిన కారణంగా విద్యారంగం నిర్వీర్యమైందని 2014లో విద్యారంగానికి 11% నిధులు కేటాయించిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన కేవలం 6.5% తగ్గిందని అన్నారు. ఈ విధంగా విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించడం వల్ల విద్యారంగం అభివృద్ధి చెందకుండా పూర్తిగా నిర్వీర్యమైన పరిస్థితి ఏర్పడింది. అనేకసార్లు విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా విద్యారంగానికి ప్రాధాన్యత దక్కుతుందని విద్యారంగానికి బడ్జెట్ ప్రభుత్వం కేటాయిస్తుందని ఆశపడిన విద్యార్థి లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరాశ మిలిగించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో మొత్తం బడ్జెట్లో విద్య రంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చింది అంటే దాదాపు 40 వేల కోట్లు పైగా నిధులు కేటాయించాల్సింది. కానీ ఇప్పుడు మొట్టమొదటి బడ్జెట్లో కేవలం 7.5 శాతానికి తగ్గించడం ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం విద్య పైన ఎందుకు అంత చిన్న చూపు అని విద్యను అభివృద్ధి పథం వైపు నడిపించి పేద విద్యార్థులకు అండగా ఉండవలసిన ప్రభుత్వాలు ఈ విధంగా విద్యారంగం పైన చిన్నచూపు చూడడం ప్రభుత్వానికి ఏ విధంగా సమంజసం అని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల పక్షాన ఉండి విద్యార్థులకు న్యాయం చేస్తారా లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్న విద్యారంగ సమస్యలు తీరడం లేదు. ఎలక్షన్ల ముందు ఇచ్చే హామీలు అమలుకు నోచుకోవడం లేదని బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు మేము విద్యకు ప్రధాన్యత ఇస్తామని విద్యాభివృద్ధికి సరిపడా బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఈ విధంగా సగానికి పరిమితం చేయడం సరికాదని ముఖ్యంగా విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధి చెందుతుందని ఆశతో నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కానీ ప్రభుత్వం మాత్రం ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా విద్యార్థి లోకానికి నిరాశ మిగిల్చడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగం పైన దృష్టి సారించి బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. లేదంటే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ పైన పునర్ ఆలోచన చేసి ఎక్కువ శాతం బడ్జెట్ విద్యారంగానికి కేటాయించాలి .లేదంటే గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆగ్రహాన్ని చదువు చూడాల్సి వస్తుందని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు.

# మాదిగలకు మరొక మంత్రి పదవి ఇవ్వాలి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ



మఠంపల్లి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం కేంద్రంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పెదపంగు కాటమయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎస్సీలజనాభా దామాషా ప్రకారం మాదిగలు 70 లక్షల మంది కలిగి ఉన్నారు రాజకీయంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నారంటే అది కేవలం మాదిగల అని తెలుసు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాం అయ్యా గత ప్రభుత్వ పాలకులు మాదిగల మోసం చేసినదని మేము భావించిన తమ ప్రభుత్వంలో ఎస్సీ కోటాలో మాదిగలకి జనాభా దామాషా ప్రకారం మరొక మంత్రి పదవి కేటాయించాలని మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో కోరుతున్నాం రెండు ఎంపీ సీట్లు ఒక్క రాజ్యసభ నామినేట్ పోస్టులు మాదిగలకి కేటాయించాలని తెలం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పక్షాన అడుగుతున్నాం. కాంగ్రెస్ పార్టీ అంటే ఇందిరమ్మ పార్టీ అంటే మా తాతలో ముత్తాతలు ప్రాణమిచ్చేది తమరికి ఒక్కసారి గుర్తు చేస్తున్నాం గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాజ్యసభ సీటు నంది ఎల్లయ్య కి ఇచ్చిన సంగతి అందరికీ తెలుసు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు సముచిత న్యాయం జరుగుతు దాని మేము భావిస్తున్నాం డప్పు కొట్టే మాదిగకుచెప్పుకుంటే మాదిగకు 5000 రూపాయలు పింఛన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావూరి విజయభాస్కర్, జిల్లా నాయకులు మేళ్లచెరువు ముక్కంటి, లక్ష్మీనారాయణ, దేవా బిక్షం, సత్తార్పు వెంకటేశ్వర్లు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం కోరుతూ ఎన్.సి.సి. ఇంటింటి అవగాహన

రాజపేట, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): రాజపేట మండల కేంద్రంలో సోమవారం పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా ఎన్. సి. సి. విద్యార్థులచే ప్లాస్టిక్ నిషేధం కొరకు ర్యాలీ, ఇంటింటి కి అవగాహన నిర్వహించారు. రాజాపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దినకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ అందజేశారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు.






# తనిఖీలతో సమస్యలని.... సహపంక్తితో భరోసాని కల్పించిన తహసీల్దార్

**ఎస్సీ, ఎస్టీ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి ): వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ.. మిర్యాలగూడ పట్టణంలోని బాలికల వసతి సోమవారం తహసిల్దార్ హరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్రంలో కొన్ని గురుకులాలు, వసతి గృహాలు బాలికలు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు వెలుగు చూస్తుండటంతో హాస్టల్ విద్యార్థులకు భరోసా కల్పించేందుకు సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించేందుకు తాహాసిల్దార్ హరిబాబు పట్టణంలోని ఎస్సీ, ఎస్టి బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజన వసతి, పారిశుద్ధ్యం, వసతి గృహ సిబ్బంది పనితీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి వసతి గృహంలోనే సహపంక్తి భోజనాన్ని చేశారు. పరీక్షల సమీపిస్తున్న తరుణంలో ఒత్తిడికి గురికాకుండా శ్రద్ధగా చదువుకొని ప్రతిభ చూపాలని బాలికలకు భరోసా ఇచ్చారు. వసతి గృహాలలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట వసతి గృహ సంక్షేమ అధికారులు సిబ్బంది ఉన్నారు.



# ప్రజాపంపిణీ వ్యవస్థపై పకడ్బందీ మార్గదర్శకాలు

**-వందశాతం ఈకేవైసి పూర్తిపై అవగాహన**
**-ప్రతి లబ్ధిదారుడు కార్డు రద్దుకాకుండా జాగ్రత్తలు**
**-చౌకదుకాణాల్లో రేషన్ డీలర్లదే బాధ్యత -వృద్ధులు, వికలాంగుల ఇండ్లకు గుర్తించాలి**

నిడమనూరు,ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ పకడ్బందీపై మార్గదర్శకాలు రూపొందిస్తు అధికార యంత్రాగం స్పష్ట మైన ఆదేశాలు జారీచేసింది. ప్రతినెల చౌకదుకాణాల ద్వారా జరుగుతున్న ప్రజాపంపిణీ సక్రమంగా విని యోగదారులకు సరఫరా జరిగేవిధంగా పక్కా ప్రణాళి కకు శ్రీకారం చుట్టింది. రేషన్ పక్కదారి పట్టకుండా ఆదిశగా లబ్దిదారుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రేషన్ డీలర్లతో తహశీల్దార్ కార్యాలయాల్లో ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించడం జరి గింది. కేవలం 75 శాతం మేరకు ఈకేవైసి ప్రక్రియ పూర్తయి మిగిలిన 25 శాతం మిగిలిపోవడంతో దానిని పూర్తిచేయడానికి అధికారులు ముమ్మర చర్యలు చేప ట్టారు. జిల్లా వ్యాప్తంగా వెళ్లి ఉన్నటువంటి చౌకదు కాణాల్లో రేషన్ డీలర్లు బాధ్యత తీసుకొని ప్రతి లబ్దిదారు డి కార్డు రద్దు కాకుండా వారికి అవగాహన కల్పించాల్సి వుంది. ఈకేవైసి నిమిత్తం ప్రజాపంపిణీ దుకాణాలకు రాలేని వృద్దులు, వికలాంగులను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి పూర్తిచేయాల్సిన బాధ్యతలను డీలర్లకు అప్పగిం చారు. దీనిలో భాగంగా ప్రజలు నేరుగా దుకాణాల్లోకి వెళ్లి ఈకేవైసి ముద్ర వేయడానికి రోజు వారిగా దుకాణాలు తెరిచి వుంచాలని కంటితుడుపు చర్యగా ఉదయం ,సాయంత్రపు వేళల్లో మాత్రమే పనిచేయడం సరైనది కాదని గుర్తించి అధికారులు రోజంతా గడువు విధించారు. ఒకవేళ గ్రామాల్లో వ్యవసాయ పనులు నిమగ్నమై ఉపాధి పనులకు వెళ్లే కూలీలను సైతం దృష్టిలో పెట్టుకొని ఈకేవైసి ప్రక్రియ గడువు ముగిసిందనే సాకులు చూపకుండా చాటింపుల ద్వారా వినియో గదారులను చైతన్య పరచాల్సిన అవసరం వుంది. ఇదిలావుండగా జిల్లాలో ఎక్కడైన డీలర్లు ఇన్చార్జ్ దుకాణాలు నడుపుతున్న వారి వివరాలను సైతం తెలుసుకొనే ప్రక్రియలో అధికార యంత్రాగం తాహశీల్దార్లను అప్రమత్తం చేసింది. ఏళ్ల తరబడి రేషన్ డీలర్లగా ఉంటూ షాపులు నడవకుండా ఉన్నటువంటి వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రెండు షాపులు నడువుతూ ప్రజాపంపిణీలో ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ చర్యలకు సైతం సన్నద్ధమవుతున్నారు. అలాంటి షాపులు, డీలర్లు నడవకుండా ఉంటున్నటువంటి వారికి నోటీసులు జారీ అయ్యే అవకాశం వుంది.

## వాడపల్లి ఎస్సైగా ఇరుగు రవికుమార్ బాధ్యతల స్వీకరణ



మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి ): మిర్యాల గూడ నియోజకవర్గంలోని వాడపల్లి ఎస్సైగా ఇరుగు రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన మామిడి రవికుమార్ నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో చిట్యాల ఎస్సైగా పనిచేస్తున్న ఇరుగు రవికుమార్ బదిలీపై వాడపల్లి వచ్చారు. ఉమ్మడి జిల్లాలో గతంలో మఠంపల్లి, మోతే, మిర్యాలగూడ లలో విధులు నిర్వహించినట్లుఎస్సై తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో అక్రమాలపై పోలీసులకు తగిన సమాచారం ఇచ్చి, అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, చట్ట ప్రకారం న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది సాధారణంగా స్వాగతం పలికి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, మల్లేష్, భాస్కర్, ఖయ్యూం, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో చల్లురు గుట్టలలో సమ్మక్క సారలమ్మల ప్రాణ ప్రతిష్ట

రాజాపేట, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని చల్లురు గ్రామ సమీపం లో యాదాద్రి మేడారం జాతర సమ్మక, సారలమ్మ, వన దేవత ల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలిసారి జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా పూర్తిగా సంబంధిత పూజారులచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జెండా ఆవిష్కరణలు పూరగుట్ట పడమటి గుట్టలపై ఏర్పాటు చేసిన అనంతరం ఊర గుట్ట (చిలకల గుట్ట వద్ద)దగ్గరా పండుగ పూజారి చే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమములో గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ పూజారులు పాల్గొన్నారు. డప్పు చప్పులు శివసత్తులతో ఊరేగింపుగా కార్యక్రమం కొనసాగింది. దీంతో చల్లూరు గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. మొక్కలు చెల్లించుకునేందుకు యాదాద్రి మేడారం చల్లూరు కు రావాలని ఇలాంటి ఇబ్బందులు కలగకుండా డబ్బు ఖర్చులు లేకుండా భక్తులు అమ్మవార్ల దర్శనం చేసుకోవచ్చని నిర్వాహకులు చెప్పారు.



# గొర్రెల పంపిణీ పథకం కొనసాగించాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామం నుండి గొల్ల కురుమల యాదవులకు డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి రెండో విడత గొర్రెల పంపిణీ కొనసాగించాలి.తెలంగాణ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం(జి ఎం పి ఎస్)సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ ప్రియాంక గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ ధర్నాలు పాల్గొన్నవారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని ఆశతో భార్యల మెడలోని పుస్తెలతాలు బంగారం బ్యాంకులలో కుశపెట్టి ఇచ్చారు గ్రామంలో 130 మంది ఒక్కొక్కరు 43.750 రూపాయలు చొప్పున సూర్యాపేట జిల్లాలో 16,900 మంది లబ్ధిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలు తరబడి ఎదురుచూస్తున్న రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.గొర్రెలు పంపిణీ చేయలేదని గత ప్రభుత్వానికి గొల్ల కురుమలు బుద్ధి చెప్పారు అదే పద్ధతిలో ఈ ప్రభుత్వం కూడా ఎవరిస్తే రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లో గొల్ల కురుమలు బుద్ధి చెప్పుతామని చేయకపోవడం దారుణమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ అకౌంట్లు డబ్బులు జమ చేయడం జరిగింది.యాదవులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం యాదవులకు గొర్రెల పంపిణీ చేస్తామని చెబితే అప్పులు తెచ్చి డీడీలు కట్టిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గొర్రెల పంపిణీ చేయకుండా మాత్రమే అధికారుల నిర్లక్ష్యం వివరించడం వల్ల గొర్రెలు వస్తాయా రావా అని యాదవులు ఆందోళన చెందుతున్నారని అన్నారు గొర్రెల పంపిణీ చేయలేని డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ పరిధిలో యాదవులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అన్నారు లబ్ధిదారులను మోసం చేస్తున్నారని కాబట్టి ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయాలని టిడిలు కట్టిన ప్రతి ఒక్కరికి ఈ పథకాన్ని వర్పింపచేయాలని చేయలేని ఎడల జిల్లాలలో యాదవులు అందరిని సమకరించి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శి కోడి ఎల్లయ్య కడారి ఐలయ్య కడారి అంజయ్య కన్నెబోయిన చంద్రమౌళి చిల్లరి సోమన్న శీల మల్లమ్మ శీలం అనిత నడిపెల్లి శీను కన్నబోయిన ఐలయ్య పరశురాములు మహేష్ లింగయ్య పుల్లయ్య సోమన్న వెంకన్న రవి శీను తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో ఘనంగా భక్త మార్కండేయ పల్లకి సేవ

రాజాపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో పద్మశాలి కులబంధువులు సోమవారం శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి జన్మదినము



సందర్భంగా గ్రామంలో భజనలతో స్వామి వారి పల్లకి సేవ ఘనంగా ఊరేగింపు జరిగింది . ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు సామల.రాజయ్య, పెంట. లక్ష్మినర్సయ్య, బింగి.శ్రీనివాస్, ఘనపురం. రాములు, సత్యనారాయణ, మహేశ్వరం. సిద్దులు,చిన్న ఆంజనేయులు,పెంట, శ్రీహరి, శ్రీనివాస్, బిల్ల.లాలయ్య, గణపురం. మార్కండేయ, గణపురం.శ్రీకాంత్, సుధాకర్, భావనందం, శ్రీను, మహేశ్వరం.సుధాకర్, లక్ష్మిపతి ,పెంట. నాగభూషణం, కడవేరుగు. వెంకటేశం,పద్మశాలి కులబంధువులు పాలుగోన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న మున్సిపల్ స్థలాన్ని కాపాడండి

**గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించిన శ్రీ కనకదుర్గా యూత్ సభ్యులు**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): పట్టణంలోని పీర్ల చావిడి సెంటర్ నందు గల మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురవుతుందని దానిని వెంటనే పరిరక్షించాలని శ్రీ కనకదుర్గ యూత్ సభ్యులు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ యూత్ సభ్యులు మాట్లాడుతూ గతంలో హుజూర్ నగర్ గ్రామపంచాయతీ ఉన్నప్పటి నుంచి నేటి వరకు పీర్ల కొట్టం బజారులో ఇంటి నెంబర్ 13-20 నందు ప్రజల అవసరార్థం ప్రభుత్వం మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మించింది తర్వాత అట్ట ట్యాంకర్ శిథిలావస్థకు చేరడంతో గ్రామపంచాయతీ వారు

కూల్చి వేయడం జరిగింది. ఇదే అదునుగా చేసి కొంతమంది వ్యక్తులు ఖాళీగా ఉన్న స్థలంపై కన్నేసిన అప్పటి తాసిల్దార్ని తప్పుదోవ పట్టించి అక్రమంగా పహాని పొంది దానిని వ్యవసాయ భూమిగా చిత్రీకరించి పహాని పొందారన్నారు. అధికారులు ఒకసారి పరిశీలన చేసి పహానిరద్దుపరిచి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా కలెక్టర్ను కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్ల కొట్టం బజార్ శ్రీకనకదుర్గా యూత్ సభ్యులు కారింగుల వెంకటేశ్వర్లు ఆకుల రాము పుట్ట గోవిందు బత్తిని వీర ప్రసాదు ఇందిరాల రాంబాబు రాగి రాజశేఖర్ కోటేశ్వరరావు. గోపి తదితరులు పాల్గొన్నారు.



# చెరువు గట్టు దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం



నార్కట్ పల్లి ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల వాస్తవ్యులు కీర్తిశేషులు దైద లింగయ్య 9వ వర్ధంతి సందర్భంగా, ఆయన సతీమణి నర్సమ్మ, సాయమ్మ, కుమారుడు దైద రమేష్- పద్మ, దైద నాగరాజు- కృష్ణ ప్రియ దంపతులు మరియు,కుతుర్రు:- అలివేలు,విజయలక్ష్మి,మరియు,మనవళ్ళ,మనవరాళ్ళ ఆదివారం మండల పరిధిలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చౌటుప్పల్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన వి.శేఖర్ రెడ్డి



చౌటుప్పల్ ఫిబ్రవరి 12 ( ప్రజాజ్యోతి) : చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ నూతన అధికారిగా వి. శేఖర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీక రించారు. నూతన ఆర్డీవో వి. శేఖర్ రెడ్డికి ఆర్డీవో కార్యాల యం సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆర్డిఓ జగన్నాథ్ రావు ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ విభాగం అధికారిగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## పిఏసీఎస్ ఛైర్మన్‌పై అవిశ్వాసం

అడ్డగూడూరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లుపై పాలకవర్గం సభ్యులు జనవరి 22న అవిశ్వాసం తీర్మానం కాపీని నల్లగొండ డిసిఓకు అందజేశారు. సహకార సంఘాల నియమ నిబంధనల మేరకు సోమవారం డీసీవో ప్రవీణ్ కుమార్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాను 10 మంది డైరెక్టర్లు విశ్వాసానికి అనుకూలంగా ఓటు వేసినట్లు విశ్వసనీయ సమాచారం. చైర్మన్ సహా మరో ఇద్దరు డైరెక్టర్లు అవిశ్వాసానికి గైర్హాజరు అయ్యారు. హాజరైన 10 మంది డైరెక్టర్లతో అవిశ్వాస తీర్మానానికి అధికారులు పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేసి అవిశ్వాస ప్రక్రియను పూర్తి చేశారు. అవిశ్వాస తీర్మాన నేపథ్యంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం దగ్గర పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అవిశ్వాసంపై కోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన ఫలితాలను బహిరంగపరచడం లేదని, వాటి వివరాలను సీల్డ్ కవర్లో కోర్టుకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు..



# ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లపై ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదు

**పాఠశాలలో ఆర్ట్ క్రాఫ్ట్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలి**

**గ్రీవెన్స్ డే లో కలెక్టర్ వినతిపత్రం చేసిన ఆర్ట్ క్రాఫ్ట్ అభ్యర్థులు**



సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): ముప్పై సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ట్,క్రాఫ్ట్ విద్యను నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నాయనీ తద్వారా నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలు దుర్భరంగా తయారయ్యిందనీ ఆర్ట్ క్రాఫ్ట్ ఉద్యోగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రియాంక కు జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మూడు దశాబ్దా లకు పూర్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ డ్రాయింగ్,లలితక ళలు,మ్యూజిక్, టైలరింగ్, కుట్లు,అల్లికలు,మెకానిజం,ఎలక్ట్రీ షియన్ మొదలగు నైపుణ్యతలను నేర్పించేవారనీ తద్వారా ఉన్నత చదువులు చదవలేని పేద విద్యార్థులు సైతం తమ కాళ్లపై తామే నిలబడేవారన్నారు.ప్రతీ డీఎస్సీ ద్వారా ఖాళీలను పూర్తి చేసేవారనీ కానీ మూడు దశాబ్దాలుగా ఖాళీ స్థానాలను ఖాళీగానే చూపుతురాన్నరనీ అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోయినప్పటికి ప్రతీ సంవత్సరం లోయర్,హయ్యర్ పరీక్షలు నిర్వహించి ప్రతీ వేసవిలో టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సు(టీటీసీ) నిర్వహిస్తున్నారన్నారు.ఈ సర్టిఫికెట్లు ఉన్నప్పటికి ఏమాత్రం ఉపయోగంలో ఉండవు.ఉపాధి మార్గాన్ని చూపించాలనే ఆలోచన కూడా ప్రభుత్వాలు ఏనాడు చేయలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక,ప్రాథ మికోన్నత,ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా,ఆదర్శ,ఆశ్రమగురు కుల,నవోదయ విద్యాలయాల్లో నియామకాలు చేపట్టి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో శ్రావణ్ కుమార్, ఎల్లయ్య, రాణి,లక్ష్మి,కల్పన,ఉమా,స్వరూప, నాగమణి, సంధ్యారాణి, రమ,ఉమా రాణి,సుజాత తదితరులున్నారు.

# శివాజీ మహారాజ్ పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): భువనగిరిలో హిందు వాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవం పురస్కరించుకుని భూదన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో శివాజీ సేన శివాజీ మహారాజ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివాజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత హిందూవాహిని ప్రచార కమిటీ కన్వీనర్ గీస ఆనంద్ సభ్యులు, రామగొని భాను, ఉదరి రామరాజు, రావుల మహేష్, ముల్కల సాయి గణేష్, ఎలగందుల నర్సింహా, బల్ల దుర్వాసులు, శివాజీ యూత్ సభ్యులు గోలను కొండ ప్రభాకర్, సీత స్వామి, బేతి నిఖిల్, బుగ్గ శివాజీ, పున్న సాయి కిరణ్ బిజెపి నాయకులు రచ్చ చంద్ర శేఖర్, గంగపురం శ్రవణ్, బడుగు శ్రీకాంత్, వంగూరి సిద్దు, చిట్టిమల్ల ప్రవీణ్, అనిల్ కుమార్, వంగూరి కుమార్, చిలువేరు నరేందర్, తావుటం ఉమాకాంత్, మావిల్ల మధు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక

హాలియా,ఫిబ్రవరి12(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీలో మున్నూరు కాపు సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నకున్నారు.సోమవారం హాలియాలోని ఉద్యోగుల విశ్రాంత భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహ,ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేష్,కోశాధికారి సుగురు నారాయణ,ఉపాధ్యక్షులుగా చాపల వెంకటేశ్వర్లు,ఎడ్ల సోమయ్య, లోకసాని పాండు,కార్యదర్శి బండి సైదులు, కార్య నిర్వాహక కార్యదర్శి లోకసాని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా గోపిశెట్టి సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికైన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్ననందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.



# ప్రజా పోరాటాలకై ఎర్రజెండాకు మద్దతు ఇవ్వాలి

**ఉద్యమ నిధికి విరాళాలు అందజేయాలి**

**సిపిఎం రాష్ట్ర సభ్యులు కొండమడుగు నరసింహ**





భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): ప్రజా పోరాటాలకై ఎర్రజెండాకు ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం కోసం కార్యాచరణ ఉద్యమ నిధికి విరాళాలను అందజేయాలని సిపిఎం రాష్ట్ర సభ్యులు కొండమడుగు నరసింహ కోరారు. మండలంలోని పిల్లయపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న జిల్లాలో మౌలిక సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని హామీలు ఇవ్వడం పదేపదే ప్రజల్ని మోసగించడం పాలకులకు అలవాటుగా మారిందని అన్నారు. ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చారని నూతన పాలకుల పనితీరును కూడా ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఆచరణలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకోవాలి అన్నారు. సంక్షేమ పథకాలన్నీ గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని వారు కోరారు. అలాగే మూసి కాలుష్యం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్న ప్రక్షాళన చర్యలు లేవు జిల్లాలో మూసిపై ఎక్కడ కూడా నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయలేదని మూసి కాలకూట విషపు నీళ్ల నుండి విముక్తి కొరకు బసవపురం గోదావరి జలాలను కాలువలకు అనుసంధానం చేయాలని అలాగే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నారాయణపురం చౌటుప్పల్ పోచంపల్లి ప్రాంత ప్రజలకు త్రాగు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు సిపిఎం మండల కార్యదర్శి పగిల్ల లింగారెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రారెడ్డి మధు బుచ్చిరెడ్డి శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి గ్రామ నాయకులు గంగారెడ్డి బాత్క బిక్షపతి పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాల కుంభకోణం

**కృష్ణా జలాల హక్కుల కోసం కాదు..బీఆర్ఎస్ పరిరక్షణ కోసమే జిల్లాలో సభ**

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్**



నాంపల్లి,ఫిబ్రవరి,12(ప్రజాజ్యోతి):నల్లగొండ జిల్లా పట్టణ కేంద్రంలో మాజీ సీఎం కెసిఆర్ నిర్వహించే సభ కృష్ణా జలాల పరిరక్షణ కోసం కాదని తన పార్టీ బీఆర్ఎస్ పరిరక్షణ కోసమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.తన పార్టీ ఎమ్మెల్యేలు క్యాడరును కాపాడుకోవడం కోసమే కృష్ణా జలాల పేరుతో సభ నిర్వహిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా మొన్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు ఒకరోజు ముందు నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఏపీ సీఎం జగన్ ఏపీ పోలీసుల చేత ఆక్రమించుకొని సెంటిమెంట్ ని రెచ్చగొట్టి బీఆర్ఎస్ కు లబ్ధి చేయాలని జగన్ చూశారని అన్నారు. ఇప్పుడు ఏపీకి వెళ్లే కృష్ణా జలాల వివాదం పేరుతో ఏపీలో రాబోయే సాధారణ ఎన్నికల్లో వైసిపి జగన్ కు మేలు చేసేందుకు ,కెసిఆర్ లబ్ది పొందేందుకు డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు.

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కృష్ణా జలాల పరిరక్షణను విస్మరించి, దక్షిణ తెలంగాణ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, రాయలసీమను రతనాలసీమగా మారుస్తానన్న కెసిఆర్ ,నేడు కృష్ణ జలాల కోసం ఉద్యమం చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఐలయ్య యాదవ్ అన్నారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ. ధరణిలో చేసిన అవినీతి అక్రమాల కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే అందుకే కొత్త నాటకం మొదలుపెట్టారని విమర్శించారు.10 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి కృష్ణా జలాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనంపై పెదవి విప్పని కేసీఆర్ పదవి పోగానే పోరాటమని ఆరాటం చేస్తే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, కృష్ణా ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ (కె ఆర్ ఎం బి ) కి టిఆర్ఎస్ ప్రభుత్వం అప్ప చెప్పడానికి నిధులు మంజూరు చేసి ఇప్పుడు తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.విభజన చట్టంలోనే కృష్ణా జలాల వాటాలు తేల్చేందుకు ప్రత్యేక కమిషన్లు వేసే నిబంధన ఉందన్నారు. గతంలోని సీఎం కేసీఆర్ కృష్ణా జలాల వాటాల విషయంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు పెట్టి తప్పు చేసి నేడు తప్పించుకోవడానికి నాటకం ఆడుతున్నారని అన్నారు. పదేళ్లలో కృష్ణ గోదావరి జలాల విషయంలో సమస్యలు వచ్చినా కెసిఆర్ స్పందించలేదని ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయ స్వార్థం కోసమే రాద్ధాంతం చేస్తారని చెప్పారు .ఉత్తర తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లు ఖర్చుపెట్టి పూర్తిచేసిన కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఎస్ ఎల్ బి సి,డిండి ఎత్తిపోతల పథకం లాంటి దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులకు పూర్తి చేయకుండా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కెసిఆర్ ఎన్ని కుయుక్తులు చేసినా పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల చేతుల్లో పరాభవం తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా ప్రాజెక్టులను కాపాడాలని వివక్షతకు గురి అయిన దిండిపోతుల పథకం. పాలమూరు రంగారెడ్డి ఎస్ ఎల్ బి సి లాంటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి పూర్తిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మోగుదాల పార్వతమ్మ,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు మేకల యాదయ్య,మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, నాయకులు పుప్పాల యాదయ్య,దానబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

హాలియా,ఫిబ్రవరి12(ప్రజా జ్యోతి) :నాగార్జునసాగర్: శ్రీశైలం ప్రాజెక్టులను టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాపాడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వానికి అప్ప చెప్పిందని బహిరంగ సభ ఇన్చార్జ్ జాజుల సురేందర్,మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.సోమవారం హాలియా మున్సిపాలిటీలోని భగత్ కుమార్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీళ్ల కోసం.. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసమని అన్నారు.నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో మునుపేన్నడు జరగని విధంగా బహిరంగ సభ ని నిర్వహించబోతున్నామని తెలిపారు.సభకు రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లా వత్ రామచంద్రనాయక్,మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటే శ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటే శ్వర్లు, పిడిగం నాగయ్య,జటావత్ రవి నాయక్, తాటి సత్యపా ల్, బీ ఆర్ఎస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సురభి రాంబాబు శ్రీకర్ నాయక్, శంకర్ నాయక్, మల్లికార్జున్ యాదయ్య,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాలియా సీఐగా రాఘవ రావు



హాలియా,ఫిబ్రవరి12,( ప్రజా జ్యోతి): హాలియా నూతన సీఐగా రాఘవరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన గాంధీ నాయక్ మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు.శాలిగౌరారంలో పనిచేస్తున్న రాఘవరావు బదిలీపై హాలియాలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చారు.శాంతి భద్రతల పరిరక్షణలో తనవంతూ విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.సహకరించాలని కోరారు. హాలియా సర్కిల్ పరిధిలోని సమస్యలు పరిష్కారం కోసం సహకరించాలని కోరారు.ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని,చట్ట ప్రకారం న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది సాధారణంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యత

**ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సాధించాలి.**

**అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక.**

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):జిల్లాలో పారిశు ధ్య పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్జీదారుల నుండి ఆర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా చూడాలన్నారు.హరిత హారంలో నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో జ్వరాలు,ఇతర వ్యాధులు ప్రభలకుండ వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించి 17 దరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు మొత్తం 43 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ వెంకటరెడ్డి,ఏ డి ఏ రామారావు నాయక్,డి ఈ ఓ అశోక్,డి డబ్ల్యు ఓ జ్యోతి పద్మ,డిటీడీఓ శంకర్ వివిధ శాఖల అధికారులు,దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సేల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం

ఫిబ్రవరి 12 కోదాడ రూరల్ (ప్రజా జ్యోతి): కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి వనరులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో ఒప్పందాలు పెట్టుకొని రైతాంగాన్ని అన్యాయం చేశారని. టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. కోదాడ కిసాన్ ఆధ్వర్యంలో నల్లగొండ సభతో ప్రజలను తప్పు ద్రోహం పట్టిస్తున్న మాజీ సీఎం కేసీఆర్ వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్పై దాడి చేయడం బీఆర్ఎస్ పార్టీ సిగ్గుమాలిన తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి బసవయ్య, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, కోదాడ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తినేని కోటేశ్వరరావు, కిసాన్ పట్టణ అధ్యక్షులు ముస్తఫా, కోదాడ నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, కోదాడ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు బాజాన్, ఆలీ భాయ్, దేగ శ్రీధర్, బీమిశెట్టి శెట్టి వెంకటేశ్వర్లు, మైలర్ శెట్టి సైదయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**సీసీ రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన**

**ఎంపీటీసీ సురుగు రాజమ్మ**



చౌటుప్పల్ ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎంపీటీసీ సురుగు రాజామ్మ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ఎంపీటీసీ పరిధి దేవలమ్మ నాగారం, దామేర, చింతలగూడెం గ్రామాలలో హెచ్ఎండిఏ నిధులు సుమారు రూ.1 కోటి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణ పనులకు సురుగు రాజమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎప్పుడూలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధికి అత్యధిక నిధులను కేటాయించిందని తెలిపారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందిస్తున్న నిధులు, సహకారంతో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకెళ్తుంది అన్నారు. సిసి రోడ్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి,నిధులు కేటాయింపు సహకరించిన జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్క సుధాకర్ రెడ్డి, సురుగు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి మల్కాపురం నరసింహ, దాచేపల్లి మనోహర్ గుప్త, సురుగు మల్లేష్, జక్కయ్యదిరెడ్డి,రాసాల జంగ య్య,పంచాయతీ కార్యదర్శి రాసామళ్ళ మోహన్, ఉప్పునూతల నరసింహ, దిలీప్,ఐతగోని నరసింహ,బొమ్మ యాదయ్య, అంజిరెడ్డి, సాయి,రాము,వడ్డేపల్లి బుచ్చయ్య,బొమ్మ రాములు, మహేష్, తిరుమల్లేష్,కొండల్ రెడ్డి,కొండ గణేష్, శ్రీశైలం, కానుగు సత్తయ్య, చింతల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాక్స్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పాలక వీడు, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి ): మ్యాక్స్ కేర్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో లో పాలకవీడు గ్రామ పంచాయితీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ యం.మౌనిక జనరల్ %డ% లప్రోస్కాపిక్ సర్జన్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని అన్నారు. సామాన్యులకి పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే మా లక్ష్యం అని కొనియాడారు. స్త్రీలకు ప్రత్యేకం గా అన్ని రకాల ఆపరేషన్లు అతి తక్కువ



ఖర్చుతో చేస్తాము అనీ అన్నారు. పాలకవీడు సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని కోరారు.ఈ క్యాంప్ లో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గంగ రాజు,మార్కెటింగ్ మేనేజర్ ఉపేందర్, సిబ్బంది అశోక్,మౌనిక,శేఖర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్,100 చాక్లెట్లు స్వాధీనం



మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): మిర్యాల గూడ నియోజకవర్గం పరిధి లోని మాడుగులపల్లి మండల కేంద్రంలో ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న వ్యక్తిని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో పనిచేస్తున్న మౌజిమ్ అలీ ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి చాక్లెట్లు కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకొచ్చి యువతకు అమ్ముతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు షాప్ పై ఆకస్మికంగా దాడి చేశారని,నిందితుడి నుంచి 100 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు తెలిపారు.

## పాలక వీడు ఎస్ఐగా కె.లక్ష్మీ నరసయ్య బాధ్యతలు

పాలక వీడు, ఫిబ్రవరి12(ప్రజా జ్యోతి ): పాలకవీడు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా పనిచేస్తున్న లింగయ్య సీసీఎస్ సూర్యాపేటకు ట్రాన్స్ఫర్ అయ్యారు. డిసిఆర్ బి నల్గొండ నుండి కె లక్ష్మీ నరసయ్య పాలక వీడు ఎస్ హెచ్ ఓ గా సోమవారం బాధ్యతలు తీసుకున్నారు.అనంతరం



మండలంలోని జాన్ పహాడ్ దర్గా ను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## గరిడేపల్లి ఎస్ఐగా ఈటె సైదులు



గరిడేపల్లి ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ఎస్ఐ గా ఈటె సైదులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తు న్న ఎస్ఐ పసిరెడ్డి వెంకట్ రెడ్డి నాగారం పోలీస్ స్టేషన్ కి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట సిసిఎస్ నుంచి ఈటె సైదులు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో అందరి సహాయ సహకారలతో శాంతి భద్రతల పరి రక్షణ కు కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యత లు స్వీకరించిన ఎస్.ఐ ఈటె సైదులు కి స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

## ఈనెల 13 నుండి జాతీయ మానవ హక్కుల కమిషనర్ పర్యటన

నల్లగొండ పిబ్రవరి 12(ప్రజాజ్యోతి): జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని ఈ నెల 13 నుండి 15 వరకు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలి పారు. మానవ హక్కులకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు లను జాతీయ కమిషన్ సభ్యురాలుకు సమర్పించదల చినట్లైతే లైజన్ అధికారి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ కుమార్ సెల్ నంబర్ 7780696154 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ ఆలయ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా సంఘ అభివృద్ధికి సంఘ బలోపేతానికి పాటుపడతానన్నారు.ఈ కార్యక్రమ%శీ%లో జిల్లా ఉపాధ్యక్షులు నామని చంద్రశేఖర్,జిల్లా యువజన అధ్యక్షుడు బొడ్డు చందు, హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ముశం సత్యనారాయణ, పి%శీ%డిప్రోలు కోటేశ్వరరావు, శ్రీరామ్ వెంకన్న, ముశినీ రామయ్య, ముశిని శంబయ్య, బోళ్ల వెంకటేశం, వీరభద్రం, సిలువేరు శీను, గంజి శీను తదితరులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరు గాయాలు



మునగాల ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని ఆకుపాముల 65వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న జియో పెట్రోల్ బంక్ వద్ద నిన్న రాత్రి 2 గంటల సమయంలో తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం చెందిన సంకినేటి మోహన్ వెంకట సత్యనారాయణ రాజు అతను భార్య దుర్గా నాగలక్ష్మి మనవడు నుండి హైదరాబాద్ వెళు న్నాం టీఎస్ జీరో యుఈ 0929 గల అశోక్ లేలాండ్ వాహనం ఇంట్లో సామాన్లు వేసుకొని హైదరాబాద్ దగ్గర లోని ఇబ్రహీంపట్నం కు వెళు తుండగా మార్గమధ్యలో ముందు వెళ్తున్న ఎపి 39 టిఎల్ 7578 గల వాహనాన్ని అతివేగంగా ఢీకొట్టడంతో దుర్గా నాగలక్ష్మి అక్కడి అక్కడే మృతి చెందగా మరో ఇద్దరుకు గాయాలు కావడంతో చికిత్స నియమిత్తం హాస్పిటల్ కి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తూ కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి తెలిపారు.

## నూతన ఏస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

మునగాల ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): మునగాల మండల్ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు, జివస్ రెడ్డి . ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్ ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా సంబంధించిన జర్నలిస్టులు సోమవారం మునగాల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బి.అంజిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ అంజిరెడ్డి మాట్లాడుతూ,ప్రజా రక్షణతో పాటు వారి సమస్యలు పరిష్కరిస్తూ, శాంతిభద్రతలు పరిరక్షించడం పోలీసుల ప్రధమ కర్తవ్యమని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు జరిగే న్యాయం ద్వారానే పోలీసులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శామ్యూల్ మాట్లాడుతూ,ప్రజలు ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బాధితులకు నిష్పక్షపాతంగా న్యాయం జరిగేలా చూడాలని అభ్యర్థించినారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి ఉపాధ్యక్షులు నాగబాబు, జర్నలిస్టులు తుమ్మల వెంకటేశ్వర్లు, సోమపొంగు గోపి, అనంతుల శీను, దామెర రవి సుంకరి సతీష్. తోకల .సైదులు, పాముల రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## నేరేడుచర్ల ఎస్ఐగా అజ్మీరా రవీందర్



నేరేడుచర్ల ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఎస్ఐ గా అజ్మీరా రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పరమేష్ మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట విఆర్ నుంచి అజ్మీరా రవీందర్ నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో అందరి సహాయ సహకారలతో శాంతి భద్రతల పరి రక్షణ కు కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యత లు స్వీకరించిన ఎస్.ఐ అజ్మీరా రవీందర్ కి స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

## వెంకటలక్ష్మి కారుణ్య పత్రం నియామకం

**కార్మికులందరికీ అందుబాటులో ఉంటా: వెంకటలక్ష్మి**



సూర్యాపేట జిల్లా కోదాడ గత పది నెలల క్రితం బిల్ కలెక్టర్గా కొనసాగుతూ అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన ఆంగోతు నాగు నాయక్ భార్య భూక్య వెంకటలక్ష్మి కి కారుణ్య నియామకం కింద బిల్ కలెక్టర్ గా నియామక పత్రాన్ని అందజేసిన నూతన మునిసిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల మున్సిపల్ కమిషనర్ యస్. వెంకటేశ్వర నాయక్ ఈ సందర్భంగా వెంకటలక్ష్మికి ఇరువురు శుభాకాంక్షలు తెలియజేశారు . తదనంతరం బుక్యా వెంకటలక్ష్మి మాట్లాడుతూ తన భర్తనుకోల్పోయి ఎటువంటి ఉపాధి లేక శోకంతో ఉన్న తనకు తన భర్త ఉద్యోగాన్ని తనకు అందించి తన కుటుంబంలో వెలుగు నింపే యందుకు సహకరించిన చైర్ పర్సన్ సామినేని ప్రమీలకు మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్ నాయక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తపరిచారు.

## సూర్యాపేట జిల్లాలో పలువురు జిల్లా అధికారులు బదిలీలు

సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):సూర్యాపేట జడ్పీ సీఈఓ గా ఖమ్మం జిల్లా లో పని చేస్తున్న వి.వి అప్పారావు సూర్యాపేటకు బదిలీ అయ్యారు.అలాగే ఖమ్మం జిల్లా అడిషనల్ డి.ఆర్.డి. ఓ లో పని చేస్తున్న బి.శిరీష,డిప్యూటీ జెడ్పి సీఈఓ గా సూర్యాపేట కు బదిలీ అయ్యారు.డి.ఆర్.డి.ఓ పిడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి జి మధుసూదన రాజు సూర్యాపేటకు బదిలీ అయ్యారు.సూర్యాపేట జిల్లా లో గత కొంత కాలంగా పని చేసిన (సీనియర్)అధికారి పి.డి సుందరి కిరణ్ కుమార్ ఆయన సొంత శాఖ అయిన వ్యవసాయ శాఖ కు బదిలీ అయ్యారు.వనపర్తి జిల్లా లో పని చేస్తున్న డి.పి.ఓ సురేష్ కుమార్ సూర్యాపేట కు బదిలీ కాగా,సూర్యాపేట జిల్లాలో పనిచేసిన యాదయ్య ను మెదక్ జిల్లాకు బదిలీ బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# మునగాల ఎస్సై పి లోకేష్‌కు ఘన సన్మానం



మునగాల ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మునగాల ఎస్సై పి లోకేష్ బదిలీ పై సూర్యాపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్ళుతున్న సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై పి లోకేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు, జాప్వర్,విద్యా భవాణి ఫాతిమా బేగం పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కోదాడ కాపుగల్లు గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన కోదాడ రూరల్ ఫిబ్రవరి 12. (ప్రజా జ్యోతి) కాపుగల్లు గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య ఎనర్జీఎస్ నిధులనుండి ఐదేళ్ల లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు శంకుస్థాపన

## ఎంపిడిఓ జ్యోతి లక్ష్మికి వీడ్కోలు పలికిన సిబ్బంది



మిర్యాలగూడ,ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయిన మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి సోమవారం మండల పరిషత్ సిబ్బంది, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సెర్ప్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. మండలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనుల్లో సంపూర్ణ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జర్నలిస్టులు ఖాజాహామీదుద్దీన్, రంగా శ్రీనివాస్, ఎండి అస్లాం, పి. యాదగిరి, జివెంకన్న, జంగా లక్ష్మణ్ యాదవ్,కె. రాంప్రసాద్, ఎస్కె అయూబ్, ఖాజానాజీముద్దీన్, మంద సైదులు, కె. నాగాచారి, ఎ.రమేష్,బొంగరాల మట్టయ్య, ఇంచార్జి ఎంపిడిఓ పి. కరుణాకర్ రావు, ఎంపీఓ టి. వీరారెడ్డి, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, ఎపిఎం శేషయ్య, కృష్ణమూర్తి, ఆర్డబ్లుఎస్, పిఆర్ ఏఇఇలు మౌనిక, శారద, ఆదినారాయణ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఎస్టీ బాలికల వసతిగృహం అధికారిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని ప్రీ మెట్రిక్ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం అధికారిని ఎం అహల్యను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు అధికారిణి విధులు నిర్వహిస్తున్న చోట ఉండకపోవడం, విద్యార్థులకు సరిగా భోజనం పెట్టకపోవడంపై సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం.

**హాస్టల్ల నిర్వాహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దు...**

– జిల్లా కలెక్టర్

సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు.సోమవారం ఆమె తన చాంబర్ లో సంక్షేమ శాఖల అధికారులతో వసతి గృహాల నిర్వహణ,సంక్షేమ శాఖల పై సమీక్ష నిర్వహించారు జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, అదేవిధంగా ఇతర సౌకర్యాలన్నీ కల్పించాలని అన్నారు. మిర్యాలగూడ ప్రీ మెట్రిక్ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం అధికారిణి ఎం .అహల్య హాస్టల్లో ఉండకపోవడమే కాకుండా , విద్యార్థినులకు భోజనం సరిగా పెట్టకపోవడంపై ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. హాస్టల్ ను తనిఖీ చేసిన అనంతరం ఈ చర్య తీసుకున్నట్లు ఆమె తెలిపారు . హాస్టళ్ల నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

వారి వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ అధికారి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ తదితరులు వున్నారు.




## పురుగు మందుల అవశేషాలు లేని ఉత్పత్తులు సాధించాలి

**ఐసిఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. ఉద్ధం సింగ్ గౌతమ్**



గరిడేపల్లి ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): రైతులు పురుగు మందుల అవశేషాలు లేని ఉత్పత్తులు సాధించడానికి కృషి చేయాలని ఐసిఏఆర్ డిప్యూటీ జనరల్ డా. ఉద్ధం సింగ్ గౌతమ్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రం లో ఏర్పాటు చేసిన రైతు సదస్సు,వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు ఖర్చులను తగ్గించడానికి కృషీ చేయాలని,వ్యవసాయాన్ని ఒక వ్యాపారంగా చూడాలని అన్నారు. రైతుల ఉత్పతులు స్థానిక మార్కెట్లలో విక్రయించే బదులు వారి స్వంత ఉత్పత్తులను ఎఫ్ పి ఓ ద్వారా ఎగుమతి చేయాలని, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లతో టైఅప్ చేయడానికి కృషీ చేస్తాం అన్నారు. మిలినియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డ్స్ ను డి.డి.జి ముఖ్య అతిథిలు తెలంగాణకి చెందిన రైతులకి ఇవ్వడం జరిగింది.గడ్డిపల్లి కే . వి.కే శాస్త్రవేత్తలు తయారుచేసిన కే . వి.కే 2023-24 ప్రోగ్రామ్స్, జీవన ఎరువులు, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు మరియు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల కరదీపకలు విడుదల చేశారు.వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి వాతావరణాన్ని తట్టుకునే పంటల వైపు రైతులు మళ్లాలని అన్నారు.సమగ్ర వ్యవసాయ విధానాలు వలన రైతులకి నెల, నెల ఆదాయం వస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో డాఎం యం.స్నేహలత %బాా×=ణ ఖఎఖ% సెక్రటరీ వారు పాల్గొని కే.వీ.కే శాస్త్రవేత్తలు రైతుల కోసం చేసే శిక్షణ కార్యక్రమాల గురించి విచ్చేసిన రైతులకు తెలిపారు. తరువాత ప్రకృతి వ్యవసాయం పై అవగాహణ మరియు అధిక సాంద్రత ప్రత్తి సాగుపైన రైతులతో చర్చా గోష్టిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ కార్ ఏ టి ఏ ఆర్ ఐ హైదరాబాద్ నుండి సీనియర్ సైంటిస్ట్ లు డా.జె.వి.ప్రసాద్,ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.ఎ.ఆర్. రెడ్డి- ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. బి. మాలతి, ఎస్ ఏ ఐ ఆర్ డి సెక్రటరీ డాక్టర్. ఎం. స్నేహలత,బోర్డు సభ్యులు ఘంటా లక్ష్మి రెడ్డి, డాక్టర్. కె. ప్రతాప్ రెడ్డి, బి. వెంకటేశ్వర్ రావు, జి. అమరేందర్ రెడ్డి, దక్షిణ తెలంగాణ కి చెందిన కే.వి.కేల శాస్త్రవేత్తలు మరియు రైతులు వివిధ కంపెనీల నుంచి విచ్చేసిన అధికారులు, రైతు సోదరులు,లయోలా అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ శ్రీనివాస్‌కు వీడ్కోలు



నల్లగొండ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు గా నల్గొండ జిల్లా నుండి మహబూబ్ నగర్ కు ఎన్నికల బదిలీ లలో భాగంగా బదిలీ అయిన పి. శ్రీనివాస్ కు సోమవారం అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్(రెవెన్యూ), జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారిగా 5 సం. ల 9 నెలలు జిల్లాలో సేవలు అందించారని కొనియాడారు. పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, అందరి సహకారం తో విధులు నిర్వర్తించడం జరిగిందని, సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## వైష్ణవి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

**మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లీశ్వరి**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి) సూర్యాపేట మండలం ఇమాంపేట గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ మృతిచెందిన దగ్గుపాటి వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని సూర్యాపేట




మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లీశ్వరి కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇమాంపేటలో గురుకుల పాఠశాల విద్యనభ్యసిస్తున్న వైష్ణవి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలని తాను వేధింపుల వల్లే మృతి చెందిందని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ని ఆర్ సి ఓ లని వెంటనే సస్పెండ్ చేసి వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సమాఖ్య టౌన్ అధ్యక్షురాలు దేవరం సుజాత పస్యవీణ దేవరం అరుణ పులిచింతల వీణ ఎస్కె ఆశ పుల్లముల ప్రమీల జూలకంటి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 8 ఫిర్యాదులు

సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు వచ్చిన 8 మంది ఫిర్యాదు దారుల పిర్యాదులు తీసుకుని,సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.ప్రజలు సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి,చట్ట ఉల్లంఘనలు పాల్పడితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.





# సువెన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాట్ ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది ఆరోగ్యానికి స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగినదని ఎస్పి తెలిపినారు.సువెన్ ట్రస్ట్ వారి సౌజన్యంతో కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.జిల్లా పోలీసు అధికారు లు, సిబ్బంది మినరల్ వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకొని స్వచ్ఛమైన మంచినీటితో ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎఎస్పీ నాగేశ్వరరావు,ఏ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి,డిఎస్పీ నాగభూషణం,ఆర్ ఐ నర్సింహ,ఆర్ఎస్ఐ లు,సిఐ లు, ప్రెసిడెంట్ రామచందర్ గౌడ్,సువేన్ వైస్ ప్రెసిడెంట్ ఆపరే షన్ కె.వి శేషగిరి రావు,జనరల్ మేనేజర్ మెయింటెనెన్స్ పి.జే.రాయుడు,ఏజీఎం అడ్మినిస్ట్రేషన్ సిహెచ్.వెంకటరెడ్డి, పిఆర్ఓ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్**

సూర్యాపేట రూలర్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి ) :

సూర్యాపేట రూరల్ పరిధిలోని ఇమా%శీ%పేటలో ఉన్న హెచ్పిసిఎల్ టెర్మినల్ లో పనిచేస్తున్న ట్యాంకర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకుండా సమయపాలన లేకుండా వెట్టిచాకిరి చేపిస్తున్న యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆయిల్ టాంకర్స్ %�d% డ్రైవర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం సమ్మె మొదటి రోజు ప్రారంభమైంది కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే పరిస్థితి యాజమాన్యం లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. సమయపాలన లేకుండా తంబు విధానాన్ని ప్రవేశపెట్టి డ్రైవర్ల యొక్క జీవితాలతో ఆడుకుంటున్నారని వారి యొక్క లోడింగ్ అన్ లోడింగ్ సాంకేతిక సమస్యలు వచ్చినప్పటికీ వాటిని పరిష్కరించకుండా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లను ఎలాంటి నోటీసులు లేకుండా వారి ఇష్టానుసారంగా తొలగించడం ఇదేమిటి అని అడిగితే సాటి డ్రైవర్లను కూడా తొలగించే పరిస్థితి యాజమాన్యం వచ్చిందని అన్నారు. యాజమాన్యం ఆటవిక ఆలోచనలతో కార్మికుల యొక్క కనీస వసతులు తీర్చలేని హిందుస్థాన్ పెట్రోల్ లిమిటెడ్ యాజమాన్యం మరియు ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం తక్షణమే స్పందించి వారి సమస్యలకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమ్మె సమస్యలు పరిష్కారం వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, యూనియన్ అధ్యక్షులు ఎండి బాబా, ప్రధాన కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు సాయిబాబా, కోశాధికారి నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కోశాధికారి రాఘవరెడ్డి, పాషా, సైదులు, హరి, శ్రీకాంత్ లింగయ్య, దీకొండ శ్రీనివాస్, పెంద్ర కృష్ణ వివిధ రంగాల కార్మిక నాయకులు ఈ సమ్మెకు సంఘీభావంగా మద్దతు పలికినారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్



నిడమనూరు, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):హెబంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహెూన్నతమైన వ్యక్తి 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్'. యావత్ భారత దేశం అంతా సంచరిస్తూ ఉప్పు అమ్ముకుంటూ, ఆవులను మేపుకుంటూ దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకం చేశారు. స్థిరనివాసం ఆవశ్యకతను తెలిపి, బంజారా జాతిని మూఢనమ్మకాల నుంచి హింసా, మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని బంజారాల గురువు 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్' హితోపదేశం చేశారు. ఆయన జయంతిని బంజారాలు ఒక పండుగలా జరుపుకుంటారు.

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజన ఆరాధ్య దైవం సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం. సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారు. ఆయన జయంతిని పండుగలా జరుపుకొంటారు. గిరిజనులకు దశ – దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో శ్రీ సంత్‌సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు.

1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్న మయ్యారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైంది. ఈ క్రమంలోనే బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది.

సేవాలాల్ ఆవులను కాస్తూ అడవిలో దొరికే బంకమట్టితో రొట్టెలు చేసి తినేవారు. ఈ విచిత్ర ప్రవర్తన తలిదండ్రులకు తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ హింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని, ఎప్పుడు సత్యమే పలకాలని తన తెల్లటి గుర్రం తులారాం పై తిరుగుతూ ప్రబోధించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, దాహంతో ఉన్న వారికి మంచి నీళ్ళు తాగించాలని, దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపించాలని, సహాయం కోరిన వారికి అండగా ఉండాలని, ఏడుస్తూ కూర్చుంటే ఉన్నతులు కాలేరని ఎన్నో జీవిత సత్యాలను తెలియచేశారు.

గోర్ బంజారాల్లో ఉండే దురలవాట్లను దూరం చేయడానికి సంఘ సంస్కర్తగా సేవాలాల్ జన్మించారని అదృశ్యవాణి వినిపించిందట. ఆ క్రమంలోనే గోర్‌బంజారా కుటుంబాలు తిరుపతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని అక్కడి నుంచి రాయచూర్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకున్నాయి. గోర్‌బంజారాల సంఘ సంస్కర్త సేవాలాల్ ధైర్యసాహసాలను, ఆధ్యాత్మిక శక్తిని తెలుసుకున్న హైదరాబాద్ నిజాం నవాబు ఆయన శక్తిని పరీక్షించడానికి విషతుల్యమైన తినుబండారాలను పంపారు. ఈ విషయాన్ని అమ్మవారి అనుగ్రహంతో తెలుసుకున్న సేవాలాల్ మహారాజ్ తన స్పర్శతో విషహారాన్ని అమృతహారంగా మార్చి ఆరగించారు.

సేవాలాల్‌తో పాటు ఆ ఆహారం తిన్న బంజారాలకు ఎలాంటి హాని కలగకపోవడంతో ఆయన శక్తిని తెలుసుకున్న నిజాం నవాబు హైదరాబాద్‌లోని మహారాజ్‌గంజ్, బంజారాహిల్స్ ప్రాంతాలను బహుమానంగా ఇచ్చారని లంబాడి పెద్దలు చెబుతారు. సేవాలాల్ మహారాజ్ పొహరాఘడ్ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పచుకొని బంజారాలను సంస్కరించే బోధనలు కొనసాగించారు. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గోర్ భాయ్ అని పిలువబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా గుర్తింపు పొందారు.

మధ్యయుగంలో మహమ్మద్ గోరికి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో కాకతీయుల కంటే ముందే లంబాడీలు ఉన్నారని, వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్యసాహసాలను చూసి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుంది. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంఘిక అభివృద్ధిలో వెనుకబడి లంబాడీలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఎంతో ఉంది. సేవాలాల్ మహిమల పైన అనేక కథనాలు కలవు. దేశంలో బంజారాల జనాభా సుమారు పది కోట్లు. వీరి ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ మహారాజ్ జీవితం బంజారాలకే కాక యావత్ సమాజానికి ఆదర్శప్రాయం. కాబట్టి వీరి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి.

**రామావత్ దినేష్ నాయక్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు:**

భారతదేశంలో కోట్ల జనాభా కలిగి ఉండి బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజాభివృద్ధికి చైతన్యానికి బంజారా బిడ్డలను భక్తి మార్గంలో నడిపించేలా చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కృషి చేశారు. అలాంటి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా(లంబాడి) బిడ్డలను గుర్తించి సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరం.. మా బంజారా జాతి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్న అదే విధంగా భారతదేశంలో అన్ని కులాలకు మతాలకు వారి వారి పండుగలకు సెలవు దినం ఉంది కానీ నేటికీ బంజారా పండుగలకు సెలవు దినం లేదు. అదే 15 ఫిబ్రవరి జరిగే 284వ సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవుదినంగా ప్రకటించాలని కోరుతున్నాం.